# విషయసూచిక.


| విషయము. | | పుట. |
|---|---|---|
| పీఠిక | ... | 1 |
| షష్ఠ్యంతములు | ... | 6 |
| **ప్రథమాశ్వాసము.** | | |
| ప్రతిష్ఠానపురవర్ణనము | ... | 8 |
| పురూరవుని సౌందర్యాదులు | ... | 14 |
| పురూరవునియొద్దికి నారదుఁడు వచ్చుట | ... | 16 |
| నారదుఁడు పురూరవునకు రాజనీతి చెప్పుట | ... | 18 |
| నారదుండాత్మవిద్యోపదేశము చేయుట | ... | 20 |
| నారదుఁడు నాకమున కేఁగుట | ... | 26 |
| **ద్వితీయాశ్వాసము.** | | |
| చంద్రునివృత్తాంతము | ... | 32 |
| బుధునిచరిత్రము | ... | 37 |
| వసిష్ఠుఁడు విష్ణుని స్తుతించుట | ... | 38 |
| ఇలాకన్య పురుషుఁ డగుట | ... | 40 |
| రాజకుమారుఁడు ఈశ్వరశాపమున సుందరియగుట | ... | 45 |
| స్త్రీయైన సుద్యుమ్నుఁడు బుధుని మోహించుట | ... | 49 |
| **తృతీయాశ్వాసము.** | | |
| పురూరవుని రాజ్యాభిషేకము | ... | 62 |
| పురూరవుని చైత్రయాత్ర | ... | 63 |
| ఊర్వశి పురూరవుని విరాళిగొనుట | ... | 68 |
| మన్మథోపాలంభనము | ... | 76 |
| చంద్రోపాలంభనము | ... | 77 |
| మలయానిలోపాలంభనము | ... | 78 |

# విషయసూచిక.


| విషయము. | | పుట. |
|---|---|---|
| కోకిలాద్యుపాలంభనము | ... | 79 |
| ఊర్వశిని సఖులు లూఱడించుట | ... | 80 |
| త్రైలోకవర్తి యనుచిలుక తనచెలికి ఊర్వశివృత్తాంతముఁ జెప్పుట. | | 81 |


## చతుర్థాశ్వాసము.


| | | |
|---|---|---|
| గ్రీష్మఋతువర్ణనము | ... | 87 |
| వర్షాకాలవర్ణనము | ... | 89 |
| ఋషుల తపోవిఘ్నమునకై యింద్రుఁ డూర్వశిని బంపుట | ... | 92 |
| ఊర్వశి మిత్రావరుణులయొద్దికి భూమికి వచ్చుట | ... | 95 |
| పుష్పాపచయవర్ణనాదికము | ... | 97 |
| జలకేళివర్ణనము | ... | 99 |
| మిత్రావరుణు లూర్వశిని శపించుట | ... | 105 |
| హేమంత ఋతువర్ణనము | ... | ,, |
| శిశిరఋతువర్ణనము | ... | 106 |
| పురూరవుఁడు మాఘస్నానము సేయ నేఁగుట | ... | 107 |
| తపనుఁ బ్రత్యక్షమైనసూర్యుని రాజు స్తుతించుట | ... | 108 |


## పంచమాశ్వాసము.


| | | |
|---|---|---|
| వసంతఋతువర్ణనము | ... | 118 |
| చారులు పురూరవునకు విచిత్రవనవృత్తాంతముం జెప్పుట | ... | 120 |
| పురూరవుఁడు చిత్రవనముం జూడ నేఁగుట | ... | 122 |
| పురూరవుం డూర్వశికడకుఁ జెలికాని బంపుట | ... | 126 |
| పురూరవుఁ డూర్వశిని నిజపురంబునకుఁ దెచ్చుట | ... | 132 |
| సూర్యాస్తమయాదివర్ణనము | ... | 134 |
| ఇంద్రునిపంపున గంధర్వులూర్వశికై భూలోకమునకు వచ్చుట | ... | 143 |

క. ఇయ్యింతి కోర్కి సఫలం, బయ్యెడు నని యనునయించి యధిపతి కడకుం
జయ్యన నరిగి మృదూక్తులఁ, దొయ్యలివృత్తాంత మతనితోఁ దెల్పుటయున్. 114

ఉ. ఆపలుకుల్ సుధారససమంచితసారములై చెవుల్ సొరన్
భూపతి యాత్మహర్షరసపూర్తికి నేమనవచ్చుఁ బూర్వసం
తాపవశాకృశశ్లథకనత్కటకాంగదముద్రికాదిర
త్నోపలభూష లంగములయుబ్బునఁ బొల్చెను బిక్కటంబులై. 115

తే. ఉల్లమునకు నిండారులై వెల్లివిరియఁ, బొందునానందరసవార్ధిబుద్బుదంబు
లనఁగ దట్టంబులై పులకాంకురంబు, లవయవంబులఁ బొడమంగ నవ్విభుండు. 116

మ. చిరకాలంబుననుండియున్ హృదయరాజీవాంతరాళంబునన్
హరిజుం డేసినచిల్కుటమ్ముగతి సమ్యక్కీలితం బైన ని
ర్జరబిబ్బోకవతీలలామవిషయేచ్ఛాబద్ధసంకల్ప మీ
శ్వరుఁ డీడేర్పఁ దలంచె నేఁటి కనుచున్ సన్మిత్రుతో నిట్లనున్. 117

ఉ. ఈచపలాక్షిరూపము సుమీ మునుచిత్రపటంబునందు నేఁ
జూచి విరాళినొందుట కిశోరమృగేక్షణ యీలతాంగి దృ
గ్గోచరమయ్యె నిచ్చట నసంశితభాగ్యగతిన్ విలంబ మే
లా చతురత్వ మేర్పడ విలాసినిపొందు ఘటింపఁ జేయుమా. 118

వ. అనినం జతురమతి యమ్మహీపతి కి ట్లనియె. 119

మ. జగతీనాథకులావతంస వినుమా సంకల్పసిద్ధుండ వీ
వగుటన్ నీదుమనోరథంబు సఫలం బౌ సంశయం బేల బా
ళిగ నిచ్చోఁ గలవింతలెల్లఁ గనుపోల్కిన్ దత్సమీపంబునం
దగురీతిన్ విహరింపుచుండ నవలా తానే నినుం జేరెడున్. 120

చ. అనవుడు సంతసించి మనుజాధిపుఁ డాప్తసహాయుఁడై బుగు
ల్కొనియెడు తావులం బొలుచు క్రొవ్విరితేనియ లాని ఝుంకృతి
ధ్వను లొనరించుతుమ్మెదకదంబముచేఁ జెలువొందుపూఁబొదల్
గనుఁగొనుచు న్నిలింపగణికాస్థితకుంజముచెంత కేగినన్. 121

ఉ. సిగ్గును వేడ్కయున్ బెరసి చీఁకటివెన్నెలలై మొగంబులోఁ
జగ్గొకవింతసేయ నృపుసన్నిధి నొఁదలవాంచి నీకుఁ దా
మొగ్గితి నంచుఁదెల్పుగతి మ్రొక్కె లతాంగి పతాకయుగ్మస
మ్యగ్గరుడోపలాంకవలయాంకితహస్తఘటల్లలాటయై. 122

